01ATP19F_01ATP19F.qxd 19-10-2023 PM 11:09 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 20 అక్టోబర్ 2023 పేజీలు : 04


# జగన్ సామాజిక న్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం

## - సామాజిక న్యాయ బస్సు యాత్రను జయప్రదం చేద్దాం - మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నా బిసి, నా ఎస్సీ, ఎస్టీ, నా మైనార్టీ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సామాజిక న్యాయాన్ని వివరిద్దామని రాష్ట్ర మంత్రి, వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని కెటిఆర్ ఫంక్షన్ హాలులో ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలతో మంత్రి సామాజిక న్యాయ బస్సు యాత్ర వైఎపి నీడ్స్ జగన్ నిర్వహణపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నేతలతోపాటు సమావేశ అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజకీయ ఉన్నతి కోసం చేపట్టిన కార్యక్రమాలను తీసుకెళ్లేందుకు సామాజిక న్యాయ బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతోం దన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను మూడు ప్రాంతాలుగా విభజించి బస్సు యాత్ర చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా 24 నుంచి నవంబర్ 9 వరకు రాయలసీమజిల్లాల్లో సమావేశాలను నిర్వహించ బోతున్నామని, 26న శింగనమల నియోజకవర్గం నుంచి బస్సు యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. గతంలో బడుగు బలహీన వర్గాలలో రెండు పార్టీలు తమకు ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్పా రాజకీయ గుర్తింపు ఇవ్వలేదని గుర్తించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులాలు, మతాలు చూడకుండా పేదరికాన్ని చూసి సమన్యాయం చేశారని, పేర్కొన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు గ్రామస్థాయిలో, మండల స్థాయలో జిల్లా స్థాయిలో వారికి అనుకూలమైన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు ఇచ్చే వారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఎంత మేలు చేసింది బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు. కృష్ణ జలాలపై న్యాయ పోరాటం చేస్తామని ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకుందన్నారు. నారాభువనేశ్వరి యాత్రపై ఏ ముందని తాను మాట్లాడాలని మంత్రి పేర్కొన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా వైసీపీ వెంటనే ఉన్నారని పేర్కొన్నారు. నాయకులంతా పూర్తి స్థాయిలో సామాజిక న్యాయ బస్సు యాత్రలో జయప్రదం చేసి వై ఏపి నీడ్స్ జగన్ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కృషి చేయాలని సూచించారు. ఈసందర్భంగా బస్సు యాత్రపై పార్టీ ముఖ్య నేతలతో మంత్రి సుదీర్ఘంగా చర్చించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మంత్రి ఉ షాశ్రీ చరణ్, ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, శంకర్‌నారాయణ, తిప్పేస్వామి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, సిద్దారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దీపికలతోపాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 11,194 మందికి లబ్ధి





మెగా చెక్‌ను లబ్ధిదారులకు అందిస్తున్న కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:**

జగనన్న చేదోడు పథకం ద్వారా శ్రీసత్యసాయిజిల్లా వ్యాప్తంగా 11,194 మందికి లబ్ధి చేకూరినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. గురువారం ఎమ్మిగనూరు బహిరంగ సభ నుండి వర్చువల్ విధానం ద్వారా జగనన్న చేదోడు పథకం 4వ విడత మొత్తాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా మొత్తాలను జమ చేసే ఆర్యక్రమాన్ని పుట్టపర్తి కలెక్టరేట్‌లోని విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మణ్ తుంగా ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, బిసి కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్నపాటి,వృత్తిపరమైన వ్యాపారాలు చేసుకునే బలహీన వర్గాలైన నాయీబ్రాహ్మణులు, రజకులు, టైలర్ల కుటుంబాలకు కోవిడ్ లాక్‌డౌన్‌సమయంలో ఆర్థికంగా నలిగిపోయిన సందర్భంలో ప్రభుత్వం గమనించి జగనన్న చేదోడు పథకం ద్వారా మొదటి, రెండవ, మూడవ విడతల వారీగా రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. అదే క్రమంలో 4వ యేడాది సైతం శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 11,194 మందికి రూ.11,19,40,000ల మొత్తాన్ని వాలంటీర్ల ద్వారా ఇంటింటి సర్వే చేయించి రాజకీయాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన నాయీబ్రాహ్మణులు, రజకులు, టైలర్లను లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా ఇతర కారణాలతో లబ్ధి పొందకుంటే వెంటనే సచివాలయాలు, వాలంటీర్ల ద్వాఆర తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని, సంబంధిత వివరాలు జిల్లా బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో కూడా సంప్రదించవచ్చని తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులకు ఇందుకు సంబంధించి మెగా చెక్‌ను పంపిణీ చేశారు.

### నేడు ఎంప్లాయీస్ గ్రీవెన్స్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 3వ శుక్రవారం 20వ తేదిన జిల్లా కలెక్టర్ వారీ కార్యాలయంలో ఎంపా ్లయీస్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నటుల జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వివిద శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు వారికి సంబంధించి సర్వీసు మ్యాటర్లకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని దరఖాస్తులో పొందుపరచి తమ సిఎఫ్‌ఎంఎస్ ఐడి మరియు ఎంప్లాయీ గుర్తింపు నెంబరుతో ఎంప్లాయీ గ్రీవెన్స్ నందు హాజరు కావాలని తెలియజేశారు.

# జగన్ కక్షసాధింపే చంద్రబాబు అరెస్టు

## - ఎన్ని కుట్రలు పన్నినా టిడిపి విజయాన్ని ఆపలేరు - గోనుగుంట్ల సూర్యనారాయణ



మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్; అక్టోబర్ 19 ప్రభాతవార్త**

"నిజాయితీకి అవినీతి భయపడుతుంది.... నిజానికి అబద్ధం బెదురుతుంది.... దొరను చూచి దొంగ తలదించుకుంటాడు". అనే ఈ సూక్తికి నిలువెత్తు సాక్ష్యం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంటూ మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఎద్దేవా చేశారు. నీతికి నిదర్శనం.. నిజాయితీకి ఆదర్శంగా ఉండే చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం తీవ్ర అన్యాయమని ఆయన వాపోయారు. దీన్ని జగన్ కక్షసాధింపు చర్యగానే ప్రజలు భావిస్తున్నారని ఆయన అన్నారు. గురువారం ధర్మవరంలోని తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని అణగదొక్కాలని చేసిన కుట్రలో చంద్రబాబు అరెస్టు ఒక భాగమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అవినీతి లేకపోయినా ఉన్నట్లు సృష్టించి కేసులు బనాయించడం అన్యాయమన్నారు. తొలుత రూ.3వేల కోట్లు చంద్రబాబు ఖాతాలోకి వెళ్ళినట్లు వైసిపి నాయకులు చెప్పగా, చట్టాన్ని ఉల్లంఘించి ఢిల్లీ, హైదరాబాద్‌లలో సిబిసిఐడి అధికారులు విలేకర్ల సమావేశాలు ఏర్పాటు చేసి రూ.371 కోట్లు అని ఒక సారి రూ.27 కోట్లు అని మరోసారి చెబుతూ చంద్రబాబు ఖతాకు వెళ్ళినట్లు కల్పించడాన్ని ఏమనాలని ఆయన ప్రశ్నించారు. ఆ మొత్తాలు ఎవరినుండి వెళ్ళాయో చెప్పకపోవడం వారి తప్పుడు లెక్కలకు నిదర్శనమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుండి 2.40 లక్షల మంది శిక్షణ పొందారని, వారిలో 85 వేల మంది దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. గుజరాత్‌లో రూ.580 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ పనిచేయగా రాష్ట్రంలో రూ.370 కోట్లతో నిర్వహించినట్లు తెలిపారు. సిమెన్ కంపెనీ 90 శాతం భరించగా రాష్ట్రం 10 శాతం మాత్రమే భరించినట్లు తెలిపారు. లేని ఇన్నర్ రింగ్ రోడ్డు విషయంలో అవినీతి జరిగిందని తప్పుడు కేసులు బనాయించడం జగన్‌మోహన్‌రెడ్డి కుట్రకు నిదర్శనమన్నారు. ఎపి ఫైబర్ నెట్ వర్క్ ద్వారా గుజరాత్ కంటే అతి తక్కువ మొత్తానికి కనెక్షన్లు ఇచ్చిన విషయం ప్రజలకు తెలుసన్నారు. చంద్రబాబును ఇబ్బంది పెట్టాలన్న లక్ష్యంతో జగన్‌మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా బాబు విజయాన్ని ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు కోసం ప్రపంచంలోని తెలుగు వారందరూ పరితపిస్తున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు చలువవల్లనే దేశ విదేశాల్లో లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబును జైల్లో పెట్టి ఎన్నికల్లో గెలవాలన్న ధ్యేయంతోనే ప్రతిపక్షాల మద్దతు ఓటర్లను తొలగిస్తున్నారని ఆయన వాపోయారు. చంద్రబాబుకు మద్దతు పెరుగుతుండడంతో సహించలేని జగన్ రాష్ట్రంలో 144 సెక్షన్‌తో పాటు 30 యాక్ట్ అమలు చేస్తున్నారన్నారు. ఈ చట్టాలు ప్రతిపక్షాలకు మాత్రమే వర్తింపజేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది ప్రజా స్వామ్యమా .. పాలేగాళ్ళ రాజ్యమా.. అంటూ ఆయన ప్రశ్నించారు. పాలెగాళ్ళ రాజ్యంలో ఇంత అరాచకం ఉండదని ఆయన తెలిపారు. నిజంగా చంద్రబాబు తప్పుచేసి ఉంటే అధికారంలోకి రాగానే ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు జైలు లోపల ఉండి నిజాయతీపరునిగా నిరూపించుకోవాలని సజ్జల రామక్రిష్ణారెడ్డి అనడం సబబా అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు. 30 కేసుల్లో జైలుకు వెళ్ళిన జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు తన నిజాయితీని నిరూపించుకోలేదని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులు నోరెత్తితే కేసులు బనాయించడం పరిపాటి అయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడని ఆయన ప్రశ్నించారు. జగన్ కుటుంబంతో పాటు వైసిపి ఎంఎల్ఎలు, ఆ ఎంఎల్ఎల అనుచరులు మాత్రమే అభివృద్ధి చెందినట్లు ఆయన స్పష్టం చేశారు. చిన్నాన్నను చంపిన అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయకుండా పోలీసు వ్యవస్థను తన చెప్పు చేతల్లో పెట్టుకుని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. 8 సార్లు కరెంట్ బిల్లులను పెంచి రూ.58వేల కోట్ల భారాన్ని ప్రజలపై ఉంచారని ఆయన విమర్శించారు. ఈ మొత్తంలో జగన్ బినామీ సంస్థ అయిన షిర్డీసాయి ఎలక్ట్రికల్ సంస్థ ఖాతాకు 60 శాతం పోతుందన్న విషయం ఎవరికి తెలియదని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులు పెంచలేదన్న విషయం కూడా తెలుసన్నారు. ఇప్పటికైనా చంద్రబాబును విడుదల చేసి చేసిన తప్పును ఒప్పుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

# ఉద్యోగుల సంక్షేమం ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

## - త్వరలోనే 2500 నూతన ఆర్టిసి బస్సులు - ఆర్టిసి ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి



ఆర్టిసి ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఛైర్మన్

**అనంతపురం సిటీ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఆర్టిసి ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య రక్షణతోపాటు ప్రయాణికుల భద్రతకు ఏపిఎస్ ఆర్టిసి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆ సంస్థ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో రూ.67.74 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వైద్య శాలను గురువారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఆర్టిసి ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఆర్టిసి ఎండి ద్వారకా తిరుమలరావు, ఎంపి తలారి రంగయ్య, ఆర్టిసి జోనల్ ఛైర్మన్ మాల్యవంతం మంజుళలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలోని పలు విభాగాలను ప్రారంభించి అందులోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆర్టిసి ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. ఆర్టిసి ఉద్యోగుల ఆరోగ్యంకోసమై అత్యాధునిక వైద్య శాలను ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రతి నెల 1వ తేదిన 290 కోట్లను జీతాల రూపేన చెల్లించడం జరుగుతోందన్నారు. సీఎం జగన్ ఆర్టిసిలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. నూతనంగా 2,500 బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని, త్వరలోనే ఆ బస్సులన్నీ రోడ్లపైకి వస్తాయన్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే ఆర్టిసి ఉద్యోగుల్లో ప్రభుత్వంలో విలీనం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతోసమానంగా వారికి పెన్షన్ విధానం ఐఆర్ ఇవ్వడంతోపాటు ప్రత్యేక ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సమయంలో ప్రైవేట్ బస్సుల కన్నా ఆర్టిసి బస్సులో తక్కువ చార్జీలు వసూలు చేయడం ఇదే తొలిసారి అన్నారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పర్యవరణ హితం కోసం ఆర్టిసిని వినియోగించుకోవాలని సూచించారు. ఆర్టిసి ఎండి ద్వారకా తిరుమల రావు మాట్లాడుతూ.. ఆర్టిసి ఉద్యోగుల కోసం 18 డిస్పెన్సరీలు, రెండు ఆసుపత్రులు ఉన్నాయని, ప్రతి సంవత్సరం ఉదో ్యగులకు మెడికల్ టెస్టులను నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టిసి అధికారులతోపాటు ఆర్టిసి యూనియన్ నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్య నైపుణ్యాభివృద్ధికి కియా సహకారం

## - కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ - శిక్షణ కోసం ప్రభుత్వ సంస్థలకు 8 కార్లు పంపిణీ





మాట్లాడుతున్న కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, పంపిణీ చేసిన కార్లు

**పెనుకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

రాష్ట్రంలో విద్య నైపుణ్యాభివృద్ధికి కియా ఇండియా సహకారం అందిస్తుందని చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ అన్నారు. గురువారం కియా కార్ల పరిశ్రమలో కియా ఇండియా ప్రతినిధుల సమక్షంలో ఆటో మొబైల్ మెకానికల్ విద్యార్థుల ప్రాక్టికల్ శిక్షణ కోసం అనంతపురం, నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు 8 కారులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కబ్డాంగ్ లీ ఆంధ్రప్రదేశ్ లో విద్య, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడంలో కియా ఇండియా ముఖ్యమైన అడుగు ముందుకేసింది అన్నారు. అనంతపురం, నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస ్థలకు ఎనిమిది కార్లను ఉచితంగా అందించామన్నారు. విద్యార్థులకు ఆచరణాత్మకంగా నేర్చుకోవడంలో ప్రాజెక్టుల కోసం పరిశోధన చేయడంలో విద్యార్థులకు ప్రయోజనంచేకూరుతుందన్నారు. యువకులకు విద్య కీలకమని, వారి పురోగతకి తగిన వనరులను పెంపొందించడం అవసరమని కియా ఇండియా గుర్తించిందన్నారు. విరాళంగా ఇచ్చిన కార్లు విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తాయని ఆశిస్తున్నామన్నారు. ఆటోమోటివ్ శిక్షణ, పరిశోధన ప్రాజెక్టులు సంబంధిత రంగాలలో సమాజానికి మరింత సహకారం అందంచడానికి ప్రేరేపిస్తాయని ఆయన వివరించారు. విద్య, నైపుణ్యాభివృద్ధిలో కియా ఇండియా ప్రమేయం ఆటో మోటివ్ పరిశ్రమలో దాని పాత్రకు మించి విస్తరించిందన్నారు. శిక్షణ కోసం ఈ వాహాలను అందించడం ద్వారా, కియా ఇండియా యువతకు పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా అవకాశాలను కల్పిస్తోందని భవిష్యత్ శ్రామిక శక్తి అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని చెప్పారు. విద్యార్థుల కోసం ఆటో సర్వీస్ టెక్నీషియన్ ప్రోగ్రాం, పెనుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు లైబ్రేరీ బ్లాక్ బిల్డింగ్, ఐటిఐ కళాశాల ఆధునిక ల్యాబ్‌ల సహకారం, అనంతపురంలోని సూపర్ స్పెషలిటీ క్యాత్ ల్యాబ్‌కు వినియోగ వస్తువుల విరాళం వంటి సిఎస్ఆర్ కార్యక్రమాలలో కియా ఇండియా విస్తృతంగా చేపట్టిందన్నారు. సుబ్బరాయుని పల్లిలో ప్రాథమిక ఆరోగ్యక ఏంద్రం, గుట్టూరు, పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్య పరికరాలు అండ్ డేకేర్ షెల్టర్ 05 నగరాల్లో ప్లాస్టిక్ పదార్థాల వ్యాప్తిని నిరోధించడానికి ప్రాజెక్ట్ తదితర కార్యకలాపాలు చేపట్టిందన్నారు. అనంతరం క్రీడాకారులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ రామమూర్తి, తాడిపత్రి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ మంతేసులు, ఎన్‌కె.విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, కియా ఇండియా ప్రతినిధులు తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాల వైఫల్యం

## - అంబానీ అదానీలకు కల్పంచిన ఊరట రైతులకు కల్పించాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ





పొలాన్ని సందర్శిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**గార్లదిన్నె, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

శింగనమల నియోజకవర్గం పరిధిలోని గార్లదిన్నె ప్రస్తుత వర్షాకాలంలో సకాలంలో వర్షాలు రాకపోవడంతో రైతులు సాగు చేసిన పటలు, పత్తి, ఆముదం, వేరుశనగ, కంది, పెసర, అలసంద, తదితర పంటలు పూర్తిగా నష్టపోయారని కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. గురువారం గార్లదిన్నె మంలడం ఎగువపల్లి గ్రామంలో వేరుశనగ పత్తి ఆముదపంటలు నష్టపోయిన రైతుల పొలాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్‌లు పరిశీలంచి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్బంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శ కె.రామకృష్ణ మాట్లాడుతూ.. ఎకరాకు 40వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి వేరుశనగ, కంది, ఆముదం, పత్తి, పంటను రైతులు సాగు చేశారని, అయితే సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంట దిగుబడి 90 శాతం తగ్గిపోయిందన్నారు. దీని వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. శింగనమల నియోజకవర్గంలో హెచ్ఎల్‌సి కాలువ రైతులకు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను పూర్త చేయకపోవడంతో వ్యవసాయానికి సాగునీరు అందలేకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాల్యం నారాయణస్వామి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిరుతల మల్లికార్జున, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వైఎల్ రామాంజినేయులు, సిపిఐ శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శచెన్నప్ప యాదవ్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శ రాము, సిపిఐ గార్లదిన్నె మండల కార్యదర్శి శర్మాస్‌వలి, రైతు సంఘం కార్యదర్శి వన్నూరు వలి, నూర్‌బాషా, చౌడప్ప, చిరు, షాషావలి, సుబ్బారెడ్డి, చిన్న వన్నూర్, ఖాదర్‌బాషా, దస్తగిరి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య రాచపాలెంకు సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం

**అనంతపురం బ్యూరో: అక్టోబర్ 19 ప్రభాతవార్త**



ప్రముఖ సాహితీ వేత్త ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డికి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం దక్కింది. 2006 నుండి సాహితీ వేత్త శాంతినారాయణ సతీమణి విమలశాంతి జ్ఞాపకార్థం స్థాపించిన 'విమల శాంతి సాహిత్య సేవా సమితి' ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో తెలుగు సాహితీ వేత్తలకు ప్రతిష్టాత్మకంగా సాహిత్య పురస్కారాలు అందించి గౌరవిస్తున్న విషయం తెలిసిందే. 2021 నుండి విమల స్మారక సాహిత్య పురస్కారాలతో పాటు విమల స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారాలను అందిస్తోంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం సాహిత్య జీవిత సాఫల్య పురస్కారానికి ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డిని జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. ఈ పురస్కార సభ స్థానిక ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలోని ఎసి ఆడిటోరియంలో ఈ నెల 22 ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సాహిత్య వేత్తలు, సాహితీ ప్రియులు, సాహిత్యాభిమానులు హాజరై సభను జయప్రదం చేయాలని శాంతినారాయణ కోరారు.

# అనంతపురం ఆర్డీవో మధుసూదన్ బదిలీ



- ప్రజల అధికారిగా పలువురి ప్రశంసలు
- ప్రత్యేకత చూపుతూ వినూత్నంగా సేవలు
- గాడిలో పడిన రెవెన్యూ యంత్రాంగం
- పలువురితో రెవెన్యూ సింహంగా గుర్తింపు

వివరాలు 2లో...

04ATP19_04ATP19.qxd 19-10-2023 PM 11:08 Page 1



# ఓటర్ల జాబితాలో కూడికలు తీసివేతల కుట్రలు

## సాక్ష్యాధారాలతో కేంద్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు - ఎంఎల్ఏ అక్రమాలపై సిట్‌తో విచారణ - చర్యలు - గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలోని కూడికలు తీసివేతల కుట్రలపై కేంద్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఓట్ల తొలగింపులు, చేర్పులు, మార్పులను ఎంఎల్ఏ తనకు అనుకూలంగా చేసుకున్నారని ఆయన వాపోయారు. ఎంఎల్ఏకు తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారుల కుయుక్తులను క్షుణ్ణంగా పరిశీలించి సాక్ష్యాధారాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష మద్దతు ఓట్లను తొలగించి, అనర్హులైన వారిని ఓటర్లుగా చేరుస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎన్నికల కమీషన్‌ను ధర్మవరం తీసుకవచ్చి విచారణ చేయిస్తామన్నారు. ఇందులో అధికారుల చేతివాటం ఉంటే చర్యలు తప్పవన్నారు. ధర్మవరంలో 24,806 ఓట్ల తొలగించాలని వైసిపి సిఫారస్సు చేసిందని తెలిపారు. అందులో 2వేల మంది చనిపోయి ఉంటారని, వివాహ మైన కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్ళి ఉండవచ్చని వారిని తొలగించడానికి ఎలాం టి అభ్యంతరం లేదన్నారు. అయితే ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారి ఓటల్లను సైతం తొలగించాలనుకోవడం సమంజసం కాదన్నారు. పౌరునికి దేశంలో ఎక్కడైన ఓటు హక్కు ఉండాలన్నదే భారత రాజ్యాంగం ఆదేశిస్తోందని దాన్ని గమనించాలని ఆయన కోరారు. ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు భారతీయులేనని గుర్తుంచుకోవాలని ఆయన సూచిం చారు. అద్దె ఇళ్ళను మారిన వారి ఓటర్లను కూడా తొలగిస్తున్నారని ఆయన వాపోయారు. ఫారం 7 ద్వారా 7,300 ఓట్లును తొలగించాలని బిఎల్ఓలు జాబి తా ఇచ్చారని, అందులో నిజమైన వారిని తొలగించ వచ్చన్నారు. కొత్తగా 9833 ఓట్లు చేర్పించారని అందులో 4000 నిజమైన ఓటర్లేనని, మిగిలిన 4700 ఓటర్లను ఎంఎల్ఏ చేర్పించారని ఆయన తెలిపారు. స్థానిక ఎంఎల్ఏ తమ్ముడు వెంకటక్రిష్ణారెడ్డికి ధర్మవరంతో పాటు తిమ్మంపల్లిలో కూడా ఓటు హక్కు ఉన్న ఓటర్ల జాబితాను ఆయన విలేకర్లకు చూపారు. ఎంఎల్ఏ అ మ్మకు ధర్మవరం, తాడిపత్రిలలో ఓటు హక్కు ఉందని, ఎంఎల్ఏ చెల్లెలుకు ధర్మవరం, తాడిపత్రి, హైదరాబాద్‌లలో ఓటు హక్కు ఉందన్న విషయాన్ని గోనుగుంట్ల చూపారు. ఎంఎల్ఏ కుటుంబ సభ్యులకు రెండుమూడు ఓట్లు ఉండవచ్చని, ప్రతిపక్ష మద్దతు ఓటర్లకు ఒక చోట కూడా ఉండకూడదా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 40 వేల ఓట్లను తొలగించి గెలవాలన్న ధ్యేయంతో ఎంఎల్ఏ కుయుక్తులు పన్నుతున్నారని వాపోయారు. నియోజకవర్గం లో 50 వేల ఓట్లను తొలగి ంచినా ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవన్నారు. ఎం ఎల్ఏ అరాచకత్వానికి ప్రజ లు బెంబేలెత్తుతున్నారని ఆ యన అన్నారు. ఎంఆర్ఓ కార్యాలయంలో ఒన్-బి తొలగించి సంబందిచిన వారిని పిలిపించి సెటిల్‌మె ంట్ చేసి భూములను చౌకగా లాక్కోవడం పరిపాటిగా మారి ందన్నారు. ఇతర రాష్ట్రాలను సైతం ఎంఎల్ఏ ఇంటికి పిలిపించి బలవంతంగా భూములను రిజిస్ట్రేషన్ చేయించుకొంటున్న సంఘటనలపై తమవద్ద సాక్ష్య ధారాలు ఉన్నాయన్నారు. దీన్ని ఇప్పుడు బయట పెట్టిన వరిగేదిఏమీ ఉండ దని, తాము అధికారంలోకి రాగానే విశ్రాంత జడ్జి, డిఎస్‌పి స్థాయి అధికారు లతో సిట్ వేసి విచారణ జరిపిస్తా మని హెచ్చరించారు. ముదిగుబ్బలో డి పట్టాలను కూడా అక్రమంగా రిజిష్టర్ చేస్తున్నా రని, స్టేడియంకు కేటాయిం చిన స్థలా న్ని కూడా అమ్ముకు న్నారని ఆయన మండిపడ్డారు. అలాంటి పట్టాలను కొని నష్టపోవద్దని ఆయన ప్రజలకు సూచించారు. పోతులనాగేపల్లి లే ఔట్లలోని ఇంటి పట్టాల ను వైసిపి నాయకులు తమ బంధువుల పేర్లతో కొని పట్టాలను మార్చి స్తున్నారని తెలిపారు. వాటిపై కూడా విచారణ జరి పిస్తామని, ఆ ప్లాట్లలో భవంతులు నిర్మించినా ఊరుకోమన్నారు. ఆర్‌డిఓ అ వినీతి అంతా ఇంతా కాదని, ఆయన ఆస్తులను కూడా గుర్తించామని ఆదా రాలను సేకరిం చామని తెలిపారు. బత్తలపల్లిలో రామయ్య అనే వ్యక్తి చని పోతే అతని కొడుకుపై 307 కేసు పెట్టి జైలుకు పంపారని వాపోయారు. ఎంఎల్ఏ అక్రమాలు, అరాచకత్వంలో సహకరిస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు జాగ్రత్తగా వ్యవహరిం చాలని ఆయన హెచ్చరించారు. ప్రజల సొమ్ముతోనే అధికారులకు జీతాలు లభిస్తాయని, జగన్ సొంత జేబునుండి ఇవ్వరన్నది గుర్తించాలని ఆయన సూచించారు. ఎంఎల్ఏ ఎన్ని ఇబ్బందులు సృష్టించినా ప్రజ లు తమవైపే ఉన్నారని తెలిపారు. ఇళ్ళులేని వారికి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటిపట్టాలతో పాటు ఇంటిని నిర్మించి ఇస్తామని ఆయన తెలిపారు.



ధర్మవరంతో పాటు ఇతర ప్రాంతాల్లో ఓటు హక్కు ఉన్న ఎంఎల్ఏ కుటుంబ సభ్యుల ఓటర్ల జాబితాలు

# అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత

## - అరవీరులవారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి - జిల్లాఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల్ని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాదవ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 21 నుండి 31వ తేది వరకు పోలీసు అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకై జిల్లా పోలీస్ శాఖ సిద్ధమైంది. ఈ సందర్భంగా ఎస్.పి ఎస్.వి.మాధవ రెడ్డి గురువారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 21 నుండి అమర వీరుల వారోత్స వాలను ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 1959 అక్టోబర్ 21న దేశ భద్రత కోసం సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు భారత్-చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్, ఆక్సాయ్ చీన్‌వద్ద విధులు నిర్వహి స్తున్న క్రమంలో ఊహించని రీతిలో చైనా సైనికులు భారత్‌సరిహ ద్దుల్లోకి చొరబడి విరుచుకుపడ్డారని, సంఖ్యా బలంలో తక్కువగా ఉన్నప్పటికీ భారత జవాన్ లు ఆత్మస్థైర్యంతో చైనా సైనికులను ఎదురిస్తూ ,చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి అసువులు బాసారని గుర్తు చేశారు. అప్పటి నుండి ప్రతి యేటా 21వ తేదిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వంగా పాటి స్తున్నామన్నారు. ఈ నెల 21న అమరవీరుల సంస్మరణ దినోత్సవ స్మృతి పరేడ్, పోలీసు అమరవీరులకు నివాళులు, శ్రద్ధాంజలి ఘటించడం జరుగు తుందన్నారు. ఈ నెల 22 నుండి 30వ తేది వరకు పోలీసు అమర వీరుల గ్రామాలు/పట్టణాలు సందర్శించడం, వారు చదివిన పాఠశాలలకు వెళ్ళి వారి ఫోటోలు పెట్టుకునే లా ప్రోత్స హించి, నివాళుల ర్పించి వారిసే వలను కొనియాడనున్నట్లు తెలియ జేశారు. 24 నుండి 27వ వరకు పాఠశాల విద్యార్థులకు మహిళలు, చిన్నపిల్ల లపై లైంగిక దాడి నుండి సంరక్షణకు సామాజిక బాధ్య త, సైబర్ నేరాలు అరికట్టడంలో టెక్నాలజీ పాత్ర, ఈ నెల 26న పోలీసుల త్యాగాలు, పరాక్రమాలు తెలియజేసే చిత్రాల ప్రదర్శన, ఓపెన్ హౌస్‌ల నిర్వహణ గురించి అవగాహన కల్పించడం, ప్రదర్శనలో ఉంచే ఆయుధాలు, సాధనాలు, పరికాల ప్రదర్శన, ఈ నెల 28న పోలీసులు తమ పరిధుల్లో వైద్యశిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించడం, 28 నుండి 30వ తేది వరకు పోలీస్ వాయిద్య బృందాల ప్రదర్శనలు, పోలీసుల త్యా గాలు, పరాక్రమాలపై పాటలు ఆలపించడం, ఈ నెల 29న పోలీసు త్యాగాలపై సెమినార్లు/ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటాయన్నారు. ఈ నెల 30 అమరవీరుల కుటుం బాల్లో సాధకులకు సన్మా నం, చివరగా ఈ నెల 31న సమైక్యత దినం పాటించడంద్వారా పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగియనున్నట్లు తెలియజేశారు.



జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

# రాత్రి అయితే చాలు...పెట్రేగుతున్న మట్టిమాఫియా ఆగడాలు

బుక్కపట్నంరూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త

రాత్రి అయితే చాటుగుట్ట ప్రాంతంలో జెసిబిలతో మట్టిని తోడేస్తూ మట్టిమాఫియా పెట్రేగిపోతోంది. ముఖ్యంగా మండల కేంద్రమైన బుక్కట్నం లోని ఉమ్మడి తెలుగురాష్ట్రాల్లో రెండవ అతిపెద్ద చెరువుగా ఖ్యాతిగాంచిన బుక్కపట్నం చెరువుకు ఆనుకొని ఉన్న చారిత్రక ప్రాధాన్యత గల వరగిరి వెంకటేశ్వర స్వామి గుట్టఉంది. ఈ గుట్టలో వెలసిన వెంకటేశ్వర స్వామిని చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు కొంగుబంగారంగా కొలుస్తు ంటారు. ఇంతటి ఈ ప్రాముఖ్యత ఉన్న ఈ ప్రాంతంలో రాత్రి అవ్వగానే అడిగేవారు ఎవరూ లేన్న ధీ మాతో మట్టి మాఫియా వారు గుట్టలోని ఎర్రమట్టిని తోడేస్తూ విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారు. కాగా, ఇదేమిటని అడుగుతున్న స్థానికులతో ఉన్నతాధికారులకు చెప్పే మట్టితర లిస్తున్నామని, అడగడానికి మీరెవర ంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలుస్తున్నది. గతంలో ఈ ఎర్రమట్టి తరలింపుపై, ప్రభుత్వ ఖజానాకు ఇంతలా గండికొడుతున్న విషయం కథనాలు వెలువరించినప్పటికీ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటుండడంతో ఎర్రమట్టి మాఫీ ఆగడాలకు అడ్డుకట్ట వేసే నాథుడే కరువయ్యారు. ఇలాగే ఎర్రమట్టి తరలింపు జరిగితే భవిష్యత్తులో గుట్టతో పాటు గుడి కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, అనుమతులు ఉన్న వారు అర్ధరాత్రి మట్టి తరలించడం ఏంటని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ తతంగం అంతాజిల్లాకేంద్రానికి అతిదగ్గరలో, జిల్లా కేంద్రానికి అనుబంధంగా ఉన్న మండల కేంద్రంలోనే జరుగుతుండడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి వరగిరి వెంకటేశ్వర స్వామి గుట్టను కాపాడాలని, మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



రాత్రిళ్ళు మట్టిని తోడేస్తున్న దృశ్యం



పెద్ద ఎత్తున మట్టి తోలడంతో కళావిహీనంగా మారుతున్న వరగిరి వెంకటేశ్వరస్వామి గుట్ట

# థాంక్యూ ఎమ్మెల్యే సార్..

## - ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ప్రసన్నాయనపల్లి పంచాయితీ ప్రజానీకం - ప్రత్యేక చొరవ చూపిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ప్రసన్నాయనపల్లి పంచాయతీ రుణపడి ఉంటుంది - రాప్తాడు నియోజకవర్గం ప్రసన్నాయనపల్లి పంచాయితీ చిన్మయినగర్‌ప్రధాన రహదారి ఎట్టకేలకు పూర్తి

అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

25 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రసన్నాయనపల్లిప్రధాన రహదారిని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ రహదారిని పూర్తి చేశార ని ప్రసన్నాయనపల్లి పంచాయితీ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని కలిసి సన్మానించారు. ఎమ్మెల్యేతో అభివృద్ధి ప్రకాష్‌రెడ్డి సార్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

గత 25 సంవత్సరాలుగాఎటువంటి అభివృద్ధికి నోచుకోని ఈ ప్రధాన రహదారి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ రహదారినిపూర్తి చేశారని వైసీపీ ఇన్‌చార్జ్ వెన్నపూస లోకేష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ రహదారి బ్రిటీష్ కాలంనాటి మాస్టర్ ప్లాన్‌లో 120 అడుగుల రోడ్డున అని అప్పటి టిడిపి ప్రభుత్వం అసమర్థతో ఈ రహదారిని రోడ్ వైండింగ్‌లో కుదించారు. అనంతపురం నగరం జెఎన్‌టియు, చిన్మయ నగర్ మీదుగా రాప్తాడు బెంగుళూరు హైవేలో ఈ రహదారి కలుస్తుందన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే పరిటాలసునీత ఈ రహదారిని కేవలం రోడ్డు వైండింగ్ మధ్యలోనే పనులను అసంపూర్తిగా వదిలేశారన్నారు. ఈ రహదారికి అప్పటి టిడిపి ప్రభుత్వం రెం డు కోట్లు కేటాయించింది. కానీ చివరకు ఆ డబ్బులను కూడా టిడిపిప్ర భుత్వం వెనక్కు లాగేసుకుంది. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రెండు కోట్ల 15 లక్షలరూపాయలు నిధులలో 2 కిలోమీటర్లప్రధాన రహదారిని పూర్తి చేశారు. ప్రసన్నాయనపల్లి పంచాయతీచిన్మయ నగర్, ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీ, ఆడిటర్స్ కాలనీ, పంచాయితీరాజ్ కాలనీ, ఆర్‌జెసి క్వార్టర్స్, రాప్తా డు ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



ఎమ్మెల్యేకు థ్యాంక్యూ తెలియజేస్తున్న ప్రసన్నాయనపల్లి పంచాయితీప్రజలు

# చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులన్ని తొలగిపోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రత్యేక పూజలు

## - నవరతాత్రుల సందర్భంగా యల్లమ్మ దేవస్థానంలో దీపోత్సవం - 9 మంది మహిళలతో కలసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, దీపోత్సవం - ఆయన త్వరలోనే జైలు నుంచి కడిగిన ముత్యంలా వస్తారని ఆశాభావం

రామగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులు అన్ని వీగిపోయి ఆయన ఆరోగ్యంగా జైలు నుంచి బయటికి రావాలన్న ఆకాక్షంతో మాజీ మంత్రి పరిటాల సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా రామగిరి మండలం వెకటాపురం గ్రామంలోని యల్లమ్మ అమ్మవారి దేవస్థానంలో దీపోత్స వం నిర్వహించారు. 9 మంది మహిళల చేత.. ఒక్కొక్క మహిళ 365 దీపాలు కలగిన వత్తి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు పేరు మీద అర్చనలు కూడా చేయించారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో బాబు కోసం మేము సైతం కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఇంటింటికీ వెళ్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు, అరెస్టు రిమాండ్ గురించి వివరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడు తూ.. చంద్రబాబుపై పెట్టిన కేసులన్నీ తాత్కాలికమేనని, ఆయన త్వర లోనే నిజాయితీ నిరూపిం చుకుని బయటికి వస్తారన్నారు. ఇప్పటికే చంద్ర బాబుపై పెట్టిన కేసుల మీద ప్రజలంతా ఆగ్రహంగా ఉన్నారని ఆయన ఎలాంటి తప్పు చేయలేదని వారు బలంగా నమ్ముతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా దేవాలయాల నిర్మాణాలకు రూ.10 లక్షల చొప్పున నిధులు..!

## - కల్లంబండ ఆంజినేయస్వామి ఆలయంవద్ద జరుగుతున్న పనుల పరిశీలనలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో దేవాలయాల నిర్మాణాలకు టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా ఒక్కొక్క దేవాలయానికి 10 లక్షల రూపాయల చొప్పున నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామ కమిటీలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సూచిం చారు. గురువారం ఆయన మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంవద్ద 41వ నవంబర్ జాతీయ రహదారికి పక్కన వెలసిన కల్లంబండ ఆంజినేయ స్వామి ఆలయం నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, దేవాలయ కమిటీ ట్రస్టు సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లా డుతూ సువర్ణ ట్రస్టు ద్వారా టీటీడీ ఆంజినేయస్వామి దేవాలయం నిర్మించు కోవడానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో పనులు జరుగుతున్నాయన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఇప్పటికే నియోజకవర్గంలో 12 దేవాలయాల నిర్మాణం కోసం ఒక్కొక్క దేవాలయానికి 10 లక్షల రూపాయల చొప్పున నిధులు మంజూరు చేయించడం జరిగిం దన్నారు. ఈక్రమంలోనే చిన్నముష్టూరు గ్రామానికి చెందిన కల్లంబండ ఆంజనేయస్వామి అభివృద్ధి కమిటీ సభ్యులు తమ గ్రామంలో రెండు దేవాల యాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్సీకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్, యం.వి.రమణయాదవ్, నెరమెట్ల తిప్పారెడ్డి, ముష్టూరు ఎర్రిస్వామి, పెద్దముష్టూరు అర్జున్, మాజీ ఎంపీటీసీ బి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.





నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామి రెడ్డి దృశ్యాలు

# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలికిన మాలగుండ్ల,పాటూరి శంకర్‌రెడ్డి

గోరంట్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త: ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి వైసిపి రిజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి తదితరులు కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అలాగే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రి అడ్వైజరి కమిటీ మెంబర్ పాటేరి లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి(బాబు)తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# కాంగ్రెస్ నియోజకవర్గ కమిటీ సమావేశం

అనంతపురం క్లాక్ టవర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త: స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్య క్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి అధ్యక్షతన నియోజ కవర్గం కన్వీ నర్లు, సమన్వయ కమిటీల సభ్యులతో జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ కోరకు చర్చించడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోరకు నాయకులతో మాట్లాడడం జరిగింది. ప్రతి నియోజకవర్గం నుంచి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని జిల్లా అధ్యక్షులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, కడియాల ఫక్రుద్దీన్, వడ్ల అంజనేయులు, నగరం మైనార్టీ అధ్యక్షులు శర్మాస్ వలి, ఎం.ఎం.డి ఇమామ్, సోనీ, శీనా, ఓబులేష్, నజీర్, ఫయాజుల మహబూబ్ భాషా, లక్ష్మినారాయణ యాదవ్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబులేషు, నగర అధ్యక్షులు నిశాంత్‌రెడ్డి తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొని డాక్టర్ సాకే శైలజనాథ్‌తో చర్చించడం సరిగింది.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

# శ్రీ చాముండేశ్వరిదేవి అలంకరణలో శ్రీ కాశీవిశాలాక్షి అమ్మవారు

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసల మ్మకట్ట సమీపంలో ఉన్న శ్రీ కాశీవిశాలాక్షి సమేత శ్రీ కాశీవి శ్వేశ్వరస్వామి దేవాలయంలో దసరా నవ రాత్రుల్లో భాగంగా 5వ రోజు శ్రీ కాశీవిశాలాక్షి అ మ్మవారు గురువారం శ్రీ చామ ండేశ్వరిదేవి అలంకరణలో భక్తు లకు దర్శనమిచ్చారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. భక్తులు పెద్దసం ఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదు స్వీకరించినట్లు దేవాలయం ప్రదాన అర్చకులు శ్రీ అన్నామలైస్వామిజీ తెలిపారు.



శ్రీ చామండేశ్వరి అలంకరణలో కాశీ విశాలాక్షి అమ్మవారు

# ఇంద్రసేనా రెడ్డిని సత్కరించిన చిరంజీవిరెడ్డి

అనంతపురం సిటీ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ప్రతిపుర రాష్ట్ర నూతన గవర్నర్‌గా నియమితులైన ఇంద్రసేనారెడ్డిని బిజెపి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిజేసి సత్కరించారు. ఈసందర్భంగా కనంపల్లి చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ.. బిజెపిలో కష్టపడ్డ వారికి ఎప్పటికీ సముచిత స్థానం లభిస్తుంది అనడానికి ఇంద్రసేనా రెడ్డికి రాష్ట్ర గవర్నర్ పదవి లభించడమే నిదర్శనమన్నారు. బిజెపి పటిష్టత కోసం ఇంద్రసేనారెడ్డి చేసిన సేవలు పార్టీ నేతలు ఎప్పటికీ మరువరని కొనియాడారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి బిజెపి నేత కిరణ్‌కుమార్‌రెడ్డిని కూడా మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట తెలంగాణ బిజెపి సీనియర్‌నేత కెప్టెన్ సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలకు రెండు కార్లను డొనేట్ చేసిన కియా కంపెనీ



కార్లను డొనేట్ చేస్తున్న దృశ్యం

అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయల ఇంజినీరింగ్ కళాశాలకు కియా కంపెనీ రెండు కార్లను డొనేట్ చేసింది. కియా కంపెనీ ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలకు రెండు కార్లను ఉచితంగా డొనేట్ చేసింది. విద్యార్థులకు ప్రాక్టీనాలజీని పెంపొందించేందుకు వారికి డొనేట్ చేసింది. ఎస్కేయూ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాల, ఎస్కే యూనివర్సిటీ ప్రాముఖ్యత గురించి కియా కంపెనీ వారికి క్షుణ్ణంగా వివరించారు. కియా కంపెనీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ కెల్విన్ కార్లకు సంబంధించిన పత్రాలను వైస్‌ఛాన్స్ లర్‌కి అందజేశారు. ప్రొఫెసర్ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి కియా కంపెనీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కృష్ణకుమారి పాల్గొన్నారు.

# నూతన కళ్యాణ మండపానికి భూమి పూజ

గార్లదిన్నె, అక్టోబర్ 19 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్ర పరిధిలోని మర్తాడు క్రాస్ సమీపంలో నూతన కళ్యాణ మండపానికి ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివారెడ్డి భూమి పూజ చేశారు. వైకాపా నాయకులు ఆంజినేయులు, తన సొంత నిధులతో కళ్యాణ మండం నిర్మించబోతున్నారు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ నారాయణరెడ్డ, మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతన కళ్యాణ మండపానికి హాజరైన ఆలూరు సాంబశివారెడ్డి

# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే

తనకల్లు, అక్టోబర్ 19, ప్రభాతవార్త: వైసిపి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ ఎనర్జీ, ఫారెస్ట్, ఎన్విరాన్మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు మైన్ అండ్ జియాలజీ మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అనంతపురంకు జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి, నల్లచెరువు వైసిపి నాయకులతో కలిసి సత్య సాయి జిల్లా బార్డర్ చీకటి మానిపల్లి వద్ద మంత్రికి స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రివర్యులకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

# అనంతపురం ఆర్డీవో మధుసూదన్ బదిలీ

అనంతపురం, అక్టోబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజల అధికారిగా పలువురి ప్రశంసలు అందుకున్న అనంతపురం రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో) మధుసూదన్ కడప జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెండు, మూడు రోజుల్లో కడపలో విధుల్లో చేరనున్నారు. త్వరలో అనంతపురం ఆర్డీవోగా వెంకటేశ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 2019 సంవత్సరంలో డిసెంబరు 23వ తేదీన మొదట ధర్మవరం ఆర్డీవోగా ఆయన బాధ్యతలు చేపట్టారు. 2021 సంవత్సరం జులై 12వ తేదీన అనంతపురం ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు. ధర్మవరం ఆర్డీవోగా ఉన్న సమయంలో అక్కడ భూసమస్యలు ఎక్కువ. కనగానపల్లి, ముదిగుబ్బ మండలాల్లో రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయి. అక్కడ పని చేసిన ఒకటిన్నర సంవత్సర కాలంలో చాలా కోర్టు కేసులను పరిష్కరించారు. క్లిష్టత రమైన భూసమస్యలను పరిష్కరించారు. ప్రజాసేవలో నిమగ్నమై ఉత్తమ అధికారిగా ప్రతిభాపాటవాలను చూపుతూ జిల్లాలోనే అత్యుత్తమైన ఆదర్శ నీయమైన అధికారిగా పేరొందారు.

ఒకవైపు విధులు నిర్వహిస్తూనే అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. కలెక్టరు, జాయింట్ కలెక్టర్ల ఆదేశాలను పాటి స్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించారు. కోవిడ్ సమయంలో ధర్మవరంలో ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న ఆయన విరాళాలను సేకరించి ఆస్ప త్రిని ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. 50 పడకలను సిద్ధం చేసి వెంటిలేటర్లు, ఆక్సిజన్ పడకల ఏర్పాటు, 12 ఆక్సిజన్ సిలిం డర్లను ఏర్పాటు చేసి చాలా మంది ప్రాణాలను కాపాడారు. 2021 సంవత్స రం నవంబరు నెలలో వరద బాధితులకు మెరుగైన పునరావాస సేవలు అందించారు. అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో మూడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మెరుగైన సేవలు అందించి ప్రజలకు తామున్నామని భరోసా ఇచ్చారు. యల్లనూరు మండలంలోని పలు వరద బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. పార్నపల్లి డ్యామ్ కు భారీగా వరదనీరు రావడంతో గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలారు. ఈ నేపథ్యంలో నది గుండా నీరు ఉధృతంగా ప్రవహించి లోతట్టు ప్రాంతాలకు భారీగా వరదనీరు చేరుకుంది. యల్లనూరు మండలంలోని లక్షంపల్లి, గొడ్డుమర్రి గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలించారు. వారికి అన్ని విధాలా ఆదుకుని భరోసా ఇచ్చా రు. సరికొత్త ఆలోచనలతో 19 తహశీల్దార్ కార్యాలయాల్లో కొత్తగా రూపురేఖలు మార్చారు. తహశీల్దార్ కార్యాలయాలకు పాత వైభవాన్ని తీసుకొచ్చే ందుకు, గౌరవప్రదంగా పని చేసేలా డివిజన్‌లోని అన్ని మండలాల్లో 'నాడు-నేడు' కింద పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టారు. అనం తపురం తహశీల్దార్ ఛాంబరులో పునరుద్ధరణతో పాటు గోడ వెనుక భాగంలో జాతీయ చిహ్నం, జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. అనంత పురం రెవెన్యూ డివిజన్ పరిధిలో మార్చి 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అనంతపురం నగరంలోని కృష్ణకళా మందిరంలో రెవెన్యూ కోర్టు నిర్వహించారు. ఈ కోర్టు డివిజన్ పరిధిలో 440 కేసులకు గాను నోటీసులు జారీ చేశారు. 225 సమస్యలను పరిష్కరిం చారు. కార్యాల యంలో పని చేసే చాలా మంది అధికారులు ఇలాంటి ఆర్డీవో అధికారిని తమ సర్వీసులో చూడలేదని, మళ్లీ చూడలేమని కితాబు ఇచ్చారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా పలకరిస్తూ వారి అర్జిలను స్వీకరిస్తుండడంతో ఆర్డీవో మధుసూదన్ పలువురి ప్రశంసలు అందుకున్నారు. 2022 కొత్త సంవత్సరంలో పేదల కళ్లల్లో వెలుగు చూసేం దుకు సరికొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రజల నుంచి కానుకలు స్వీకరిం చకుండా ఆ ప్రజల సమస్యలను పరిష్కరించి, ఆ సమస్య పరిష్కారమే ప్రజలకు కానుకగా ఇచ్చారు. కొన్నేళ్లుగా పరిష్కారానికి నోచని భూసమస్యను కూడా పరిష్కరించి పేదల, ప్రజల అధికారిగా అందరి ప్రశంసలు అందుకున్నారు. ఇలాంటి అధికారిని తాము సర్వీసులో మళ్లీ చూడలేమని 19 మండలాల్లోని రెవెన్యూ అధికారులు చెబుతుండడం విశేషం. ఇలాంటి మంచి మనస్సు ఉన్న అధికా రి, సేవకు అంకితమై చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించే అధికారి మధుసూదన్ సార్‌ను బదిలీపై వెళ్లడం బాధాకరం. పని చేసిన ప్రతి చోటా అందరి ప్రశంసలు అందుకుంటున్న ఆయన త్వరలోనే పదోన్న తిపై జాయింట్ కలెక్టరు హోదాలో అనంతపురం జిల్లాకు మళ్లీ రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



అనంతపురం ఆర్డీవో మధుసూదన్

